సీఎం జగన్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి




మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హాజరైన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహ సారథులు

- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

తాడిమర్రి: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషితో రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీలక్ష్మీచెన్నకేశ్వస్వామి ఆవరణంలో డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డితో కలసి మంగళవారం ఆయన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే సీఎం వైఎస్ జగన్ అనేక సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే సంక్షేమ పథకాలు ఇచ్చే వారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుల మతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో ఆర్థిక అసమానతలు తొలగి పోతున్నాయన్నారు. రెండేళ్ల కరోనా మహమ్మారి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అతలాకుతం చేసినా తట్టుకుని సంక్షేమ పథకాలు సాధించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదని ఆయన అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో 95 శాతం సంక్షేమ పథకాలు అందించామన్నారు. గుడ్ మార్నింగ్ ధర్మవరం, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాలతో 1.2 లక్షల కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా రూ.2,362 కోట్లు అందించామన్నారు. అదేవిధంగా తాడిమర్రి మండలంలో దాడితోట వద్ద అదాని గ్రూప్ ద్వారా రూ.2400 కోట్లు,జాతీయ రహదారులకు రూ.638 కోట్లు, ముదిగుబ్బ మండలంలో జిల్లేడుబండ రిజర్వాయర్ నిర్మాణానికి రూ.668 కోట్లు సుమారు రూ.5000 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఇంటింటా వివరించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, వలంటీర్లపై ఉందని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థ, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, నాయకులు మల్లప్పగారి మాధవరెడ్డి, తాడిమర్రి రమణారెడ్డి, బండారు పెద్దబిలేసు, సల్లాపురం బాలరమణారెడ్డి, యలక శ్రీనివాసరెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, పాటిల్ ప్రకాష్‌రెడ్డి, మారక శివారెడ్డి, హనుమంతరెడ్డి, వన్నూర్‌రెడ్డి, సర్పంచులు పుల్లయ్య, వెంకటనారాయణరెడ్డి, నారాయణస్వామి, ఎంపీటీసీలు చంద్రబాబు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూర్చాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



హాజరైన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు

- జగనన్నకు అండగా నిలవాలి
- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 99 శాతం నెరవేర్చి ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం తరఫున లబ్ధి చేకూర్చామని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి సూచించారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు, వలంటీర్లు, నాయకులకు స్థానిక శివాలయం వద్ద ఉన్న కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం మండల ఎంపీపీ ఈటెరాము, మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలను వంద శాతం అమలు చేసి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. దశాబ్దాల కాలంగా రహదారి సౌకర్యం లేని మారుమూల గ్రామాలకు సైతం రహదారి సౌకర్యం ఏర్పాటు చేశామని గణాంకాలతో వివరించారు. ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్లను పెంచుకుంటూ పోతూ జనవరి నాటికి రూ.3వేలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా సచివాలయ భవనాలు, ఆర్బీకేలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నామన్నారు. పేదల ముంగిటే ప్రభుత్వ సేవలు అందుతుండటాన్ని జీర్ణించుకోలేని చంద్రబాబు అండ్ కో, ఎల్లో మీడియా ముఖ్యమంత్రిపై, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తరఫున జరిగిన మేలును, టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడి అవినీతి పాలనను ప్రజలకు వివరించాలని సూచించారు. వచ్చేనెల 1 నుంచి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని గ్రామసచివాలయాల పరిధిలో ప్రారంభిస్తామన్నారు. ప్రతి గ్రామంలోనూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరుల ఇళ్లపై పార్టీ జెండా ఎగిరే విధంగా చూసుకోవాలన్నారు. ఎంపీటీసీ సభ్యులు మగ్బూల్‌బీ, తిమ్మారెడ్డి, సర్పంచులు ఆంజినమ్మ, విష్ణుమూర్తి, నాగమునీశ్వరనాయుడు, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు బయారెడ్డి, ఓబుళరెడ్డి, కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, బీసీసెల్ ఆదెప్పనాయుడు, ఈశ్వర్‌నాయక్, గోవిందునాయక్, ఆటోకిష్టా, హనుమంతురెడ్డి, రామచంద్ర, అనిల్‌నాయుడు, రామాంజి, నారాయణస్వామి, శ్రీరాములు, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, హరిహరప్రసాద్‌రెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, ఆంజి, అల్లాబక్షు, ఉపసర్పంచులు ఈశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ బీమా అందజేత



చెక్కు అందజేస్తున్న సర్పంచ్, అధికారులు

కనగానపల్లి: వేపకుంటకు చెందిన తలారి ముసలప్ప కుమారుడు రామలింగ (30) రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో వైఎస్సార్ బీమా కింద తక్షణ ఆర్థిక సాయంగా రూ.10 వేల చెక్కును సర్పంచ్ నారాయణరెడ్డి మంగళవారం బాధిత కుటుంబానికి అందించారు. వెల్ఫేర్ అసిస్టెంట్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

కొత్తచెరువు: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎంపీపీ గాయత్రి, జెడ్పీటీసీ గంగాదేవి సూచించారు. ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో మంగళవారం జరిగిన సర్వసభ్యసమావేశంలో జరిగింది. ఎంపీపీ మాట్లాడారు. సీఎం జగనన్న అమలు చేసిన పథకాలను అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలువురు సర్పంచ్‌లు పలు సమస్యలను ఎంపీపీ దృష్టికి తీసుకురాగా వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.


సాగునీరు అందించడమే ఎమ్మెల్యే ధ్యేయం



జేసీబీతో కాలువ పనులు చేయిస్తున్న దృశ్యం

కనగానపల్లి: రైతులకు సాగునీరు అందించి వారికి అండగా నిలవడమే ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్యేయమని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. కనగానపల్లి కాటం చెరువుకు హంద్రీ నీవా కాలువ ద్వారా నీరందించేందుకు ఎమ్మెల్యే సహకారంతో మంగళవారం సబ్ కెనాల్ పనులు చేపట్టారు. ఇందుకోసం బాలేపాళ్యం సమీపంలో పూడిన పోయిన కాలువ మరమ్మతు చేయించాలని రైతులు కోరగా స్పందించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో కాలువకు మరమ్మతు పనులు చేయించినట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి తెలిపారు. ఈ కాలువ గుండా బుధవారం నుంచి చెరువుకు నీరు విడుదల చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ దాసిరెడ్డి, పెద్దిరెడ్డి, రమణారెడ్డి, రాము పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ దాడులు



పట్టుబడిన కర్ణాటక మద్యం, బైక్

పుట్టపర్తి టౌన్: నాటుసారా, కర్ణాటక మద్యంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు ఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుడిబండ, కనగానపల్లి, వేపకుంట మండలాల్లో దాడులు నిర్వహించి 54 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. పెనుకొండ సెబ్ స్టేషన్ పరిధిలో బొక్సంపల్లి క్రాస్, తిమ్మాపురం క్రాస్‌లో ఇద్దరిని అరెస్ట్ చేసి 53 టెట్రాప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. తనకల్లు, లేపాక్షి మండలాల్లో 288 టెట్రా పాకెట్లు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

కఠినంగా శిక్షించాలి

కదిరి అర్బన్: మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన తనకల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రెడ్డి నాగయ్యను కఠినంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

చంద్రబాబు, పవన్ కలసినా జగన్‌కు తిరుగులేదు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

తాడిమర్రి: చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిసినా సీఎం వైఎస్ జగన్‌కు తిరుగులేదని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తాడిమర్రిలో మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్రలు చేస్తే లోకేష్ మాత్రం ప్రజలను రెచ్చగొట్టడానికే పాదయాత్ర చేపట్టారని, 20 కేసులు ఉన్నవారికే పదవులు ఇస్తానని యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. యువతపై కేసుల్లో ఇరుక్కుంటే వారికి ఉద్యోగాలు వస్తాయా?, వారు ఉన్నత చదువులకు, లేదా ఉద్యోగాలకు ఇతర దేశాలకు వెళ్లగలరా? అని ఆయన ప్రశ్నించారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో జైలుకు పంపుతారని భయపడి లోకేష్ ఢిల్లీకి పారిపోయాడన్నారు. స్కిల్ కేసులో చంద్రబాబు జైలుకు వెళితే పవన్ కళ్యాణ్ రోడ్డుపై పడి దొర్లుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబు జైలుకు వెళ్తే కమ్మ సామాజిక వర్గం మాత్రమే గగ్గోలు పెడుతోందని, ప్రజలనుంచి స్పందన లేదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్యం



ఎన్‌పీకుంటలో న్యూట్రీషన్ స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఎస్.పీ.కుంట-2 సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారులతో ఆరా తీశారు. అంగన్ వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన న్యూట్రీషన్ స్టాల్‌ను పరిశీలించారు. అనంతరం వైద్య సేవలు పొందిన వారికి మెడిసిన్ కిట్లు అందించారు. కదిరి ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులు హుస్సేన్, తహసీల్దార్ నరేంద్రకుమార్, వైద్యులు ఆసియా, ఆనంద్‌వర్ధన్ పాల్గొన్నారు.

కొత్తచెరువు: కొత్తచెరువులోని సచివాలయం-2లో 400 మందికి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు.

తనకల్లు: బొంతలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ వైద్యులు భాస్కర్‌నాయక్. ప్రత్యూష రోగులను పరీక్షించి మందులను అందజేశారు. జెడ్పీటీసీ జక్కల జ్యోతి, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు జక్కల ఆదిశేషు, పాల్గొన్నారు.

బత్తలపల్లి: బత్తలపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో సర్పంచు అక్కిం కాశమ్మ, ఉప సర్పంచు కోటి గోపీనాథ్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ గంగిరెడ్డి, రామకృష్ణలు హాజరై రోగులకు వైద్య సేవలు అందించారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కోటి నరేష్, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప పాల్గొన్నారు.

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లిలో జరిగిన కార్యక్రమంలో డీసీహెచ్ డాక్టర్ తిప్పేంద్రనాయక్, పట్నం పీహెచ్‌సీ వైద్యురాలు ప్రమీల, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ బాబాఫక్రొద్దీన్ రోగులకు వైద్య పరీక్షలు చేశారు.స్పెషలాఫీసర్ సుబ్బారావ్, సర్పంచ్ శాంతాబాయ్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, వైస్ ఎంపీపీ రామలక్ష్మమ్మ, ఎంపీటీసీ పుల్లయ్య పాల్గొన్నారు.

అమడగూరు: పూలకుంటపల్లిలో వైద్యాధికారులు మోనా, అపర్ణలు 360 మందికి వైద్యులు చికిత్సలు చేసి మందులను పంపిణీ చేశారు. 90 మందికి కంటి పరీక్షలు చేసి 25 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్లచెరువు: ఓరువాయి పంచాయతీ 551 మందికి వైద్యాధికారి అయినుద్దీన్, వైద్యులు వైద్య సేవలు అందించారు. ఎంపీపీ రమణారెడ్డి వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రామలక్ష్మమ్మ, సర్పంచ్ గంగాదేవి, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, హెచ్‌ఏ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నం మండలం జానకంపల్లి గ్రామంలో వైద్యులు హాజరై రోగులకు వైద్య సేవలు అందించారు. ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా అగ్రీబోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ కేశప్ప, ఉపసర్పంచ్ క్రిష్టారెడ్డి సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటలక్ష్మమ్మ, అమర్నాథ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

రామగిరి: పోలేపల్లి గ్రామంలో వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ అభిలాష, ఎంపీటీసీ సుజాతమ్మ, కర్రా హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

తాడిమర్రి: నార్శింపల్లిలో వైద్యులు కృష్ణప్రసాద్, జ్యోతిర్మయి, సల్మా, విజయకుమారి 265 మందికి వైద్య సేవలు అందించారు. ప్రత్యేక అధికారి రామాంజినేయులు సర్పంచ్ నారాయణస్వామి, వైస్ ఎంపీపీ కృష్ణమనాయుడు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయ పాలన ఆదర్శం



రాయల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పుట్టపర్తి టౌన్: హంపీని రాజధానిగా చేసుకొని శ్రీకృష్ణదేవరాయలు సాగించిన పాలన ఆదర్శమని బలిజ సంఘం నాయకులు అన్నారు. స్థానిక సాయిరామంలో మంగళవారం ఆ సముదాయం ఆధ్వర్యంలో రాయల వర్ధంతిని నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ బుక్కపట్నం, పెనుకొండ వద్ద శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేసి రాయలవైభవాన్ని చాటిచెప్పాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు దామోదర్, నియోజకవర్గం అధ్యక్షుడు పూల శివప్రాద్, నాయకులు జగన్నాథ్ పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలో కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలవారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కావేటి అశోక్ కుమార్, పెనుగోలు నరేష్ పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం

బత్తలపల్లి: బత్తలపల్లిలోని కదిరి రోడ్డులో విలేజ్ మార్ట్(ఆర్‌కేఆర్ కాంప్లెక్స్)పక్కన ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బుధారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి తెలిపారు. జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.

నేడు రోడ్లను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

తనకల్లు: నారేవాండ్లపల్లి, గంగసానివారిపల్లికి నూతనంగా వేయించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి బుధవారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి మంగళవారం తెలిపారు.

వాహనాల తనిఖీ

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో జాతీయ రహదారిపై మంగళవారం ఎస్‌ఐ వంశీకృష్ణ వాహన తనిఖీలు చేపట్టారు. అటుగా వచ్చిన వాహనాలను ఆపి రికార్డులను పరిశీలించారు. రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు.

కుక్కల దాడిలో బాలుడికి గాయాలు



గాయపడిన సంతోష్‌కుమార్

ధర్మవరం అర్బన్: పట్టణంలో కుక్కలు స్వైరవిహారం చేసి బాలుడిని గాయపరిచాయి. సుందరయ్యనగర్ పాల డెయిరీ సమీపంలో మంగళవారం ఉదయం సంతోష్‌కుమార్ అనే విద్యార్థిపై కుక్కలు దాటి చేసి అరచేయి, భుజంపై కరవడంతో రక్తగాయాలయ్యాయి. స్థానికులు గమనించి కుక్కలను తరిమివేసి బాలుడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

నేడు 'గడప గడపకూ..

ఓడీచెరువు: మామిళ్లకుంట్లపల్లి గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రాజునాయుడు తెలిపారు. జరికుంటపల్లి, తిప్పేపల్లి ఎస్సీ కాలనీ, తిప్పేపల్లి, ఉంట్లవారిపల్లి, ఎస్టీ కాలనీలో జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కనగానపల్లి: ముత్తువకుంట్ల గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈఓఆర్డీ అనిల్‌కుమార్ తెలిపారు.

కార్యదర్శికి షోకాజ్ నోటీసు

గాండ్లపెంట: గొడ్డువెలగల గ్రామ సచివాలయం సంక్షేమ కార్యదర్శి అనిల్‌కుమార్‌కు జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు. విధులను నిర్లక్ష్యం చేయడంపై ఫిర్యాదులు అందడంతో షోకాజ్ నోటీసు జారీ చేశారని, 15 రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారని ఎంపీడీఓ తెలిపారు.

జగనన్నను మరోమారు ఆశీర్వదించండి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఓడిచెరువు: వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి రెండోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటుకు తోడ్పడాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మామిళ్లకుంట్లపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని మామిళ్లకుంట్లపల్లి, తొట్లిపల్లి, వడ్డివారిపల్లి, ఎం.కొత్తపల్లి గ్రామాల్లో మంగళవారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాల వ్యత్యాసాన్ని తెలియజేశారు. టీడీపీ పాలనలో తమ్ముళ్లు జన్మభూమి కమిటీల పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నారన్నారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కుల, మత, వర్గ, పార్టీ విభేదాల్లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అనేక గ్రామాలకు తారురోడ్లను వేయించడమే కాకుండా మండలం మీదుగా హైవే, నేషనల్ హైవేను కూడా తెచ్చామని, అర్హులందరికీ జగనన్న ఇళ్లను మంజూరు చేశామని, సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ముంగిటకే తెచ్చామన్నారు. మరో సారి జగనన్నను సీఎంగా చేసుకుంటే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపవచ్చన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ పర్వీన్‌భాను, కన్వీనర్ రాజునాయుడు, జెడ్పీటీసీ దామోదర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, మండల బూత్ కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షామీర్‌బాషా, అగ్రీ అడ్వైజరీ చైర్మన్ లక్ష్మిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు శివారెడ్డి, సర్పంచులు తొట్లి రంగారెడ్డి, రామచంద్రారెడ్డి, గోవిందు, వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఎలాంటి సమస్యలున్నా పరిష్కరిస్తాం



సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: మండల పరిధిలోని మల్లేపల్లి, తొప్పెటవారిపల్లి, కొండగట్టుపల్లి, మలకవేమల సచివాలయ పరిధిలోని కార్యకర్తలు, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి మంగళవారం సమావేశం అయ్యారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, సర్పంచులు పాపయ్య, వెంకటరమణ, నాయకులు మాధవరెడ్డి, క్రిష్ణయ్య, సేవే నాయక్, లక్ష్మిరెడ్డి, పెరుగు మధు, వెంగముణి, సచివాలయ కన్వీనర్లు భాస్కర్, రంజిత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జానకిరామయ్య సేవలు మరువలేనివి



జానకిరామయ్య సమాధి వద్ద పూజలు నిర్వహిస్తున్న ఆర్.జె.రత్నాకర్, కుటుంబసభ్యులు

పుట్టపర్తిరూరల్: సత్యసాయి బాబా సోదరుడు దివంగత ఆర్.వి.జానకిరామయ్య సేవలు మరువలేనివి అని పలువురు ప్రముఖులు కొనియాడారు. జానకిరామయ్య వర్ధంతిని పురస్కరించుకొని పుట్టపర్తిలోని జానకిరామయ్య ఘాట్ వద్ద ఆయన సమాధిని మంగళవారం ప్రత్యేకంగా అలంకరించారు. జానకిరామయ్య కుమారుడు, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, కుటుంబ సభ్యులు రత్నాకరం వంశీయులు, సాయిభక్తులు పాల్గొని ప్రార్థనలు చేశారు. సత్యసాయి ట్రస్ట్‌కు, పుట్టపర్తికి వారధిగా మెలిగి ఈ ప్రాంత అభివృద్ధికి జానకిరామయ్య చేసిన సేవలు వెలకట్టేనివన్నారు. శ్రీసత్యసాయి జిల్లా సాధనకు కృషి చేశారని, సీఎం జగన్ చొరవతో శ్రీసత్యసాయి జిల్లా సాకారమైందన్నారు. అనంతరం 200 మంది ఆర్.వి.జె ఆటో కార్మికులకు ఆర్.జె.రత్నాకర్ వస్త్రాలు, వంట సరుకులు పంపిణీ చేశారు. పుడా మాజీ చైర్మన్ కోటా సత్యం మాట్లాడుతూ పుట్టపర్తి అభివృద్ధికి శ్రమించిన జానకిరామయ్య సేవలను ఈ ప్రాంతవాసులు స్మరించుకోవాలన్నారు. సత్యసాయి సేవ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జగజ్జననీ నమోస్తుతే!



పుట్టపర్తిటౌన్: గాయత్రీదేవి అమ్మవారిగా సత్తెమ్మ



అన్నపూర్ణదేవిగా చిత్రావతి నది దుర్గమ్మ



నల్లచెరువు:అన్నపూర్ణగా వాసవీమాత



తలుపుల: పసుపు కుంకుమ అలంకారంలో వాసవీమాత



ధర్మవరంలో అన్నపూర్ణేశ్వరిదేవిగా దుర్గమ్మ



ధర్మవరంలో లలితాదేవిగా చెన్నకేశవస్వామి



బత్తలపల్లి: అన్నపూర్ణాదేవిగా దుర్గాదేవి



కదిరిటౌన్: లక్ష్మీదేవిగా చౌడేశ్వరి



కదిరిటౌన్: అన్నపూర్ణాదేవిగా వాసవీమాత



కొత్తచెరువు: అన్నపూర్ణేశ్వరీగా పెద్దమ్మ తల్లి

సాక్షి నెట్‌వర్క్: దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. మంగళవారం ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లోని ఆలయాల్లో సందడి నెలకొంది. భక్తులు ఆలయాలకు పోటెత్తారు.